

సంపత్రావుపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న బీరం విజయమ్మ

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం

వీపనగండ్ల, అక్టోబర్ 3 : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మండలంలోని సంపత్రావుపల్లి రామాలయం, శివాలయం అభివృద్ధి కోసం విరాళం అందజేయడంతోపాటు హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంపత్రావుపల్లి ప్రజల ఆరాధ్య దైవమైన రామాలయం, శివాలయం అభివృద్ధి కోసం సహాయసహకారాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన జంగం భీమేశ్వర్, తూంకుంట గ్రామానికి చెందిన మద్దెల మాసూమ్, పోస్టుమ్యాన్ షబ్బీర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోజర్ల రామేశ్వరరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 3 : నేషనల్ మిన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్కీం కోసం 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో నరహరి మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, విద్యార్థులు http://bsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, అందుకు సంబంధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మార్గదర్శకం చేయాలని సూచించారు.

## విద్యార్థులను అభినందించిన చైర్‌పర్సన్



విద్యార్థులను అభినందిస్తున్న చైర్‌పర్సన్

పెబ్బేరు, అక్టోబర్ 3 : పెబ్బేరుకు చెందిన విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ మంగళవారం వారిని అభినందించారు. హైదరాబాద్‌లో జరిగిన కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక రాఘవేంద్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు స్వర్ణం, మూడు సిల్వర్, నాలుగు రజిత పతకాలు సాధించినందుకు ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుమతి, గోపిబాబు, పాఠశాల డైరెక్టర్ రామన్‌గౌడ్, ప్రిన్సిపాల్ బీజెస్, కరాటే మాస్టర్ మహేశ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

పాన్‌గల్, అక్టోబర్ 3 : మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన పాలెం రాముడుకు మంజూరైన రూ.10వేల సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం సర్పంచ్ అనిత, ఎంపీటీసీ శ్యామల అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాముడు అనారోగ్యంతో చికిత్స చేయించుకున్నారని, వైద్య సాయంకోసం సీఎం సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకోగా రూ.10వేలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయుడు, ఉపసర్పంచ్ శంకరమ్మ, వార్డు సభ్యులు మౌలాలీ, శివ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, డబ్బా వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేశ్, కురుమయ్య, రాంగోపాల్, పవన్‌చారి, రామకృష్ణ పాల్గొన్నారు.



కేతేపల్లిలో బాధితుడికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

# కొత్తకోట గులాబీమయం

- మంత్రి హరీశ్‌రావు బహిరంగ సభకు ఏర్పాట్లు సిద్ధం
- 5వేల బైక్‌లతో ర్యాలీ నిర్వహించనున్న బీఆర్ఎస్ శ్రేణులు
- 40వేల మంది జనసమీకరణలో పార్టీ నేతలు



గులాబీమయంగా మారిన కొత్తకోట చౌరస్తా

కొత్తకోట, అక్టోబర్ 3 : మండలంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన పురస్కరించుకొని కొత్తకోట పట్టణం గులాబీమయంగా మారింది. పట్టణంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు బుధవారం నిర్వహించనున్న బహిరంగ సభకు సర్వం సిద్ధం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రూ.35కోట్లతో వంద పడకల దవాఖాన, కొత్తకోట పట్టణంలో రూ.5.75కోట్లతో 30 పడకల దవాఖానకు మంత్రి హరీశ్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాసులు, రాష్ట్ర గిడ్డంగుల చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించనున్నారు. అలాగే రూ.2కోట్లతో దోబి ఘాట్, బైపాస్ రోడ్డుకు రూ.కోటి 60లక్షలు, కృష్ణుని గుడి వద్ద సీసీ రోడ్డుకు రూ.50లక్షలు, మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.2కోట్లతో పనులకు భూమిపూజ చేయనున్నారు. పట్టణంలో 5వేలమందితో బైక్ ర్యాలీ, బహిరంగ సభకు 40 వేల మందితో జన సమీకరణ ఉంటుందన్నారు. అందుకు ఎస్పీ, డీ స్పీ, ఐదుగురు సీఐలు, 30మంది ఎస్సైలు, 240 హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్లతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

### మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

అమరచింత, అక్టోబర్ 3 : మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150పడకల సర్కారు దవాఖానకు భూమిపూజతో పాటు వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బుధవారం వస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్ కోరారు. అమరచింత పట్టణంలోని రాజేందర్‌సింగ్ నివాసంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్‌లతో కలిసి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం గా పని చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మక్తల్ పట్టణంలో నిర్వహించనున్న బహిరంగసభలో వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్, క్రీడాలశాఖ మంత్రి శ్రీనివాసుగౌడ్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉదయం 10 గంటల వరకు మక్తల్‌కు చేరుకోవాలని వారు కోరారు.

### ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, అక్టోబర్ 3: వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు బుధవారం మక్తల్‌కు వస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ మంగళవారం ప్రకటనలో కోరారు. మక్తల్ పట్టణంలో 150 పడకల దవాఖాన భవనం శంకుస్థాపన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వస్తున్న మంత్రి హరీశ్‌రావుకు ఘనంగా స్వాగతం పలకాలన్నారు. మండలం నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మక్తల్ సభకు హాజరుకావాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

### నేడు మదనాపురానికి మంత్రి రాక

మదనాపురం, అక్టోబర్ 3 : మండలకేంద్రంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో నిర్మించిన 136 డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించేందుకు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు బుధవారం వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### బహిరంగ సభను విజయవంతం చేయాలి

కొత్తకోట,అక్టోబర్ 3 : కొత్తకోట పట్టణంలోని నిర్వ హించే మంత్రి హరీశ్‌రావు బహిరంగ సభను విజయవంతం చేయాలని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంతోపాటు ఆయా గ్రామాల్లో బహిరంగసభపై మంగళవారం వివిధ గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు తరలి రావాలన్నారు. బైక్ ర్యాలీ ఎంపీడీవో కార్యాలయ నుంచి నిర్వహిస్తారని, అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద వివిధ అభివృద్ధి పథకాలకు భూమి పూజ ఉంటుందన్నారు. అనంతరం మంత్రి బహిరంగ సభ ఉంటుందని, కనీవిని ఎరుగని రీతిలో బహిరంగ సభకు తరలిరావాలన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశి ని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములు యాదవ్, పద్మాఅయ్యన్న, తిరుపతయ్య, ఖాజామైను ద్దీన్, తిరుపతయ్య, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభపై మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 3 : మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లమాయిపల్లి గ్రామంలో తెలుగు బద్రు భార్య మన్నెం, బదుగని శేషయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజు, సర్పంచ్ శేషయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, రామన్‌గౌడ్, బాల్‌రెడ్డి, మల్లేశ్, ఆంజనేయులు గౌడ్, శరత్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

గోపాల్‌పేట, అక్టోబర్ 3 : మండలకేంద్రంలోని రేకులగడ్డ తండాకు చెందిన మంగమ్మ(40) అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల స్వప్న రూ.5వేల ఆర్థికసాయం బాధిత కుటుంబానికి అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కోదండం, ప్రధాన కార్యదర్శి శేఖర్, గ్రామ అధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్‌గౌడ్, నాయకులు భాస్కర్, శ్రీనివాసులు, ఓంకార్ ఉన్నారు.

# డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న శరత్‌రెడ్డి

మదనాపురం, అక్టోబర్ 3 : తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మృతిచెందితే అతడి కుటుంబం రోడ్డున పడకూదనే ఉద్దేశంతో కొన్నూరు ఎంపీటీసీ శరత్‌రెడ్డి ఆర్థికసాయం అందజేసి ఆదుకున్నాడు. బాధితుల కథనం ప్రకారం మండలంలోని దంతనూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ ఎంపీటీసీ శరత్‌రెడ్డి ఫ్యాక్టరీలో డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో గతేడాది ప్రమాదవశాత్తు సూర్యనారాయాణ మృతి చెంద గా, సోమవారం రాత్రి మండల నాయకులతో కలిసి సూర్యనారాయణ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## నల్లచట్టాలను రద్దుచేయాలి

అమరచింత, అక్టోబర్ 3 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలని, అలాగే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సంయుక్త కిషన్ మోర్చా నాయకులు రాజన్న, వెంకటేశ్, అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం వారు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో పీఎం మోదీ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్‌కేఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



నల్లచట్టాలను రద్దు చేయాలని మండల కేంద్రంలో ఆందోళన చేస్తున్న ఎస్‌కేఎం నేతలు